క్లుప్తంగా

వెల్లాల హుండీ ఆదాయం రూ.9.73 లక్షలు


హుండీలను లెక్కిస్తున్న భక్తులు

రాజుపాళెం: మండలంలోని వెల్లాల పుణ్య క్షేత్రం శ్రీచెన్నకేశవ, సంజీవరాయ, భీమ లింగేశ్వరస్వాముల ఆలయాల్లోని హుండీలను శుక్రవారం లెక్కించారు. ఆలయ చైర్మన్ బుక్కసముద్రం జగీశ్వరరెడ్డి, ఈఓ బీవీ నరసయ్య ఆధ్వర్యంలో హుండీలను లెక్కించారు. 5 నెలల 27 రోజులకు రూ.9,73,227 ఆదాయం సమకూరిందని తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ పర్యవేక్షణ అధికారి ఎం.మారుతిప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు బీరం వెంకటరామిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బాలనాగిరెడ్డి, అర్చకులు మాధవాచార్యులు, శేషాచార్యులు, పవన్, సురేంద్ర, సీనియర్ అసిస్టెంట్ రామ్మోహన్, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

అరుణాచలానికి ప్రత్యేక బస్సులు

మైదుకూరు: హోలీ పౌర్ణమి సందర్భంగా తమిళనాడులోని అరుణాచలం క్షేత్రానికి ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు మైదుకూరు ఆర్టీసీ డిపో మేనేజర్ కె.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23వ తేదీన ఉదయం 6 గంటలకు సూపర్ లగ్జరీ బస్సు బయల్దేరి కాణిపాకం, వేలూరు గోల్డెన్ టెంపుల్ సందర్శించుకుని రాత్రికి అరుణాచలంలో బస చేయనున్నట్లు డీఎం పేర్కొన్నారు. 24న అరుణాచలంలో గిరి ప్రదర్శన చేసి, అరుణాచలేశ్వరుని దర్శించుకుని అదే రోజు రాత్రి బయల్దేరి మైదుకూరుకు చేరుకుంటుందని వివరించారు. 23న సాయంత్రం కూడా మరొక సూపర్ లగ్జరీ బస్సు బయల్దేరి 24న గిరి ప్రదర్శన, స్వామివారి దర్శనం అనంతరం రాత్రి తిరిగి మైదుకూరుకు బయల్దేరుతుందని తెలిపారు. 23న ఉదయం బయల్దేరే బస్సు చార్జీ రూ.1450, సాయంత్రం బస్సుకు చార్జీ రూ.1100గా నిర్ణయించినట్లు తెలిపారు. ఆన్‌లైన్ బుకింగ్ రిజర్వేషన్ కోసం 9885448199 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

చాపాడు: స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో 2024–25 విద్యా సంవత్సరంలో ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మీ తెలిపారు. 6వ తరగతి, ఇంటర్మీడియట్ ఫస్టియర్, 7, 8, 9వ తరగతులలో మిగిలిపోయిన సీట్లకు ఈ నెల 11వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనాథలు, బడి బయట ఉన్న, బడి మానేసిన పేద విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీపీఎల్ కుటుంబాలకు చెందిన బాలికల ప్రాధాన్యత ఇస్తామన్నారు. విద్యార్థి, వారి తల్లిదండ్రుల ఆధార్, రేషన్‌కార్డు, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు, పూర్వపు పాఠశాల తరగతి వివరాలు, విద్యార్థి పాస్‌పోర్ట్ సైజు ఫొటో అందజేయాలన్నారు. ఏపీకేజీబీవీ.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

కంపచెట్ల తొలగింపు

బ్రహ్మంగారిమఠం: మండలంలోని డి.నేలటూరు ఎస్సీకాలనీలో కంపచెట్లు అధికంగా ఉండడంతో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు సుబ్బరామిరెడ్డి, నాయకుడు మణ్యం శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జేసీబీ ద్వారా శుక్రవారం తొలగించారు. కంప చెట్లను తొలగించాలని కాలనీవాసులు అధికారులకు పిర్యాదు చేయడంతో స్పందించి నాయకులు స్వచ్ఛందంగా తొలగించారు. దీంతో ఎస్సీకాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

జగనన్నే మళ్లీ సీఎం కావాలి

పోరుమామిళ్ల: రాష్ట్రంలో ప్రజలందరూ బాగుండాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నే రావాలని పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి, జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి ఆకాంక్షించారు. శుక్రవారం మండలంలోని నాగలకుంట్ల బీసీ కాలనీలో నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేశారు. ప్రచారంలో వైస్ ఎంపీపీ చెన్ను రాజశేఖర్, మానవహక్కుల నేత గంగన్న, యువనేత గిరిప్రణీత్‌రెడ్డి, ఎంపీటీసీ రవి, సర్పంచ్ దస్తగిరి, మాజీ సర్పంచ్ డాక్టర్ మాబు, పంచాయతీ నాయకులు కొండారెడ్డి, బాలకోటిరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, గంగయ్య, చంద్రయ్య, జయరామిరెడ్డి, ఫణీంద్రరెడ్డి పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో భూపోరాటం

బద్వేలు అర్బన్: స్థానిక ఎన్జీఓ కాలనీలోని నూతన మున్సిపల్ కార్యాలయ వెనుకభాగంలో గతంలో టిడ్కో ఇళ్లకు కేటాయించిన ప్రభుత్వ స్థలంలో శుక్రవారం సీపీఐ ఆధ్వర్యంలో వికలాంగులు భూపోరాటం నిర్వహించారు. స్థలంలో కంపచెట్లు తొలగించి గుడిసెలు వేయించారు. అయితే భూపోరాటం చేస్తున్న విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ ఎం.కృష్ణ, అర్బన్ సీఐ యుగంధర్‌లు సిబ్బందితో అక్కడికి చేరుకుని ప్రభుత్వ స్థలాలను ఆక్రమించడం చట్టరీత్యా నేరమని, ఎవరైనా అర్హులు ఉంటే వారికి తప్పకుండా న్యాయం చేస్తామని, స్థలం ఖాళీ చేసి వెళ్లాలని హెచ్చరించారు.

మహిళా అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

- మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆదరించాలి
- ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ


వైఎస్సార్ చేయూత చెక్కును మహిళలకు అందజేస్తున్న ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ

కలసపాడు: మహిళల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చెన్నారెడ్డిపల్లె ఆర్సీఎం ఉన్నత పాఠశాల ఆవరణలో కలసపాడు, కాశినాయన మండలాల వైఎస్సార్ చేయూత లబ్ధిదారులకు మెగా చెక్కులను పంపిణీ చేశారు. ముఖ్యఅతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేకు నాయకులు, అధికారులు, మహిళలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల మహిళలకు వైఎస్సార్ చేయూత పథకం కింద ఏటా రూ.18,750 చొప్పున నాలుగు విడతల్లో రూ.75 వేలు అందించిందన్నారు. చేయూత నగదుతో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుని జీవన ప్రమాణాలు మెరుగుపరుచుకోవడం సంతోషకరమన్నారు. కలసపాడు, కాశినాయన మండలాల్లో నాల్గవ విడతలో 2,849 మందికి రూ.5.34 కోట్లు నగదు వారి ఖాతాల్లో జమ చేశారని తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వెలుగు సిబ్బంది, మహిళలు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేను సత్కరించారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

ప్రభుత్వం చేసిన మేలును మరిచిపోవద్దని, రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని బద్వేలు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధను మెజార్టీతో గెలిపించాలని డీసీ గోవిందరెడ్డి కోరారు. కార్యక్రమంలో పీఆర్‌ఆర్‌డీ ప్రభుత్వ సలహాదారు నాగార్జునరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు అంకన గురివిరెడ్డి, సూదారామకృష్ణారెడ్డి, సుదర్శన్, నారాయణయాదవ్, చిత్తా రాజశేఖర్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, గుండంహనుమంతరెడ్డి, పంగా గురివిరెడ్డి, బండి నాగసుబ్బారెడ్డి, గురయ్య, వెలుగు ఏరియా కో ఆర్డినేటర్ వెంకటసుబ్బారెడ్డి, స్థానిక సర్పంచ్ కొండా రమణమ్మ, సింగరయ్య, వెలుగు ఏపీఎం సుబ్బరాయుడు, మహిళలు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆదరించండి

బద్వేలు అర్బన్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, జరుగుతున్న అభివృద్ధిని చూసి మరోసారి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని డీసీ గోవిందరెడ్డి, డాక్టర్ సుధ అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని పుట్టాయపల్లె పంచాయతీలో ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ఏనాడు పేదల సంక్షేమాన్ని పట్టించుకోలేదని విమర్శించారు. నేడు ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో ఎలాగైనా అధికారాన్ని దక్కించుకోవాలన్న ఉద్దేశ్యంతో మరోసారి మోసపూరిత హామీలతో ప్రజల ముందుకు వస్తున్నారని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. పేదలందరికి పారదర్శకంగా పథకాలు అంది వారి జీవితాలు మరింత మెరుగుపడాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్న గెలవడం ద్వారానే అది సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

మండల పరిధిలోని పుట్టాయపల్లె పంచాయతీలోని గొడుగునూరు, పుట్టాయపల్లె బీసీకాలనీల్లో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాలతో పాటు సచివాలయ సముదాయ కాంపౌండ్‌ను ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ప్రారంభించారు. రాష్ట్రంలో సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత సచివాలయ వ్యవస్థతో ప్రజలకు మెరుగైన వసతులు కల్పిస్తున్నారని కొనియాడారు. నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులుసుధాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ యువ నాయకులు ఆదిత్యరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు రామసుబ్బారెడ్డి, పెద్దపోలిరెడ్డి, జెడ్పీటీసీ చిన్నపోలిరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, మండల కన్వీనర్ మల్లేశ్వర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

వైఎస్సార్ చేయూత చెక్కు పంపిణీ

కాశినాయన: మండలంలోని 1,376 మంది లబ్ధిదారులకు శుక్రవారం కలసపాడు మండలంలోని చెన్నారెడ్డిపల్లె ఆర్సీఎం స్కూల్ ఆవరణలో డీసీ గోవిందరెడ్డి, డాక్టర్ సుధ మహిళలకు రూ.2.58 కోట్ల వైఎస్సార్ చేయూత మెగా చెక్కును పంపిణీ చేశారు. జేసీఎస్ కన్వీనర్ హనుమంతరెడ్డి, ఏపీఎం వీరాంజనేయులు, వెలుగు సిబ్బందివైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

గీతాంజలి మృతికి కారణమైన వారిని శిక్షించాలి


కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

దువ్వూరు: గీతాంజలి మృతికి కారణమైన టీడీపీ, జనసేన సోషల్ మీడియాకు చెందిన వారిని కఠినంగా శిక్షించాలని నియోజకవర్గ జేసీఎస్ కన్వీనర్ వేమిరెడ్డి ఓబుళరెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ మహిళా అధ్యక్షురాలు కానాల విజయ ఆధ్వర్యంలో శుక్రవారం దువ్వూరు సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహం నుంచి పోలీస్ స్టేషన్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమాయకురాలైన గీతాంజలి ప్రభుత్వం ద్వారా పొందిన లబ్ధిని చెప్పడం ఆమె చేసిన నేరమా అని ప్రశ్నించారు. టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన సోషల్ మీడియా వికృత చేష్టలతో ఆమె మనస్తాపం చెంది చనిపోయారన్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో వినతిపత్రం అందజేశారు. జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ ఓబుళరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ చిరాకి బాషా, నాయకులు మంచాల రాజగోపాల్‌రెడ్డి, గోపిరెడ్డి గురివిరెడ్డి, తుమ్మల చిన్న, దువ్వూరు సర్పంచ్ చెంద్రాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన కార్యదర్శి శివనాగేంద్ర పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి


కొర్రపాడులో ప్రచారం చేస్తున్న కిరణ్‌కుమార్‌రెడ్డి

రాజుపాళెం: జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాల ద్వారా మేలు జరిగి ఉంటేనే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి సోదరుడు రాచమల్లు కిరణ్ కుమార్‌రెడ్డి కోరారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సాయంత్రం మండలంలోని కొర్రపాడు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు దొంతిరెడ్డి సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో కిరణ్‌కుమార్‌రెడ్డి, ఆయన కుమారుడు రాఘవేంద్రారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్‌రెడ్డి మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో జగనన్నను, శివప్రసాదరెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్, డీఎస్ఆర్ విగ్రహాలకు కిరణ్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రంగారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కాటిగారి ప్రతాప్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, రంగారెడ్డి, ఉప ఎంపీపీ నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజారాంరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్క్‌ఫెడ్ ద్వారా జొన్నలు కొనుగోళ్లు

గోపవరం: రైతులు పండించిన హైబ్రీడ్ రకం జొన్నలను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయనున్నట్లు బద్వేలు వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం.నాగరాజ తెలిపారు. ప్రభుత్వం జొన్నలకు క్వింటా రూ.3,180 మద్దతు ధరతో కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. మార్క్‌ఫెడ్ ద్వారా జొన్నలు కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో ఈ మేరకు రైతులు పండించిన హైబ్రీడ్ రకం జొన్నలను కొనుగోలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 15 నుంచి ఆయా రైతుభరోసా కేంద్రాల్లో రైతులు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

28న వాలీబాల్ టోర్నమెంట్

కలసపాడు: మండలంలోని పుల్లారెడ్డిపల్లెలో ఈ నెల 28న గుడ్‌ఫ్రైడే సందర్భంగా మెగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్ జయపాల్, పవన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతి రూ.30 వేలు, రెండవ బహుమతి రూ.20 వేలు, మూడవ బహుమతి రూ.10 వేలు అందజేస్తామని పేర్కొన్నారు. వివరాలకు 7036734661, 6300992943 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న రామకృష్ణారెడ్డి

కలసపాడు: కలసపాడు మూడు రోడ్ల కూడలిలోని మోతాదిరెడ్ల సత్రంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు చెముడూరు వీరస్వామి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం వివేకానంద ఫౌండేషన్ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ 8 సంవత్సరాలుగా వేసవిలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తూ ప్రజల దాహార్తిని తీర్చుతున్న వీరస్వామి ఆదర్శప్రాయుడని కొనియాడారు. వెంకటేష్, శ్రీరాములు, వెంకటేశ్వర్లు, పీరయ్య పాల్గొన్నారు.

18న మృత్యుంజయ హోమం

ప్రొద్దుటూరు కల్చరల్: స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 18న సోమవారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా మృత్యుంజయ హోమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొత్తమిద్ద రఘురామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు హోమ కార్యక్రమంలో పాల్గొని స్వామి, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

హోలిస్టిక్ శాస్త్రాల నవీకరణ జాతీయ సదస్సు


సదస్సులో మాట్లాడుతున్న ప్రొఫెసర్

పోరుమామిళ్ల: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జరిగిన «సుస్థిర అభివృద్ధి కోసం హోలిస్టిక్ శాస్త్రాల నవీకరణ» రెండు రోజుల జాతీయ సదస్సులో వెంకటేశ్వర యూనివర్సిటీ ప్రొఫెసర్ రత్నాకరణ్, యోగి వేమన యూనివర్సిటీ ప్రొఫెసర్ శంకరన్ పాల్గొని శాస్త్రాల ఆవశ్యకత వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ నరేష్ అధ్యక్షతన, భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వెంకటరావు ఆధ్వర్యంలో భౌతిక శాస్త్ర అంశంపై జాతీయ సదస్సు నిర్వహించారు. సదస్సులో అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో 20 కుటుంబాలు చేరిక


వైఎస్సార్‌సీపీలో చేరిన కుటుంబాలతో ఆదిత్యారెడ్డి

పోరుమామిళ్ల: మండలంలోని చిన్న యరసాలలో యువనేత డీసీ ఆదిత్యరెడ్డి సమక్షంలో శుక్రవారం 20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. సర్పంచులు కల్లూరు రమణారెడ్డి, చిత్తా రవిప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. జెడ్పీటీసీ ప్రసాద్, రవిప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికి జగనన్న సంక్షేమ పథకాలు అందాయని, ఆయన పాలన చూసిపార్టీలో చేరుతున్నారని తెలిపారు. యువజన విభాగం నేత గిరిప్రణీత్‌రెడ్డి, జనార్దనరెడ్డి, జి.రవీంద్రారెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణరెడ్డి, మాల్యాద్రి, జయరాంరెడ్డి, రామిరెడ్డి, మానవహక్కుల నేత గంగన్న పాల్గొన్నారు.

అధునాతన మటన్, ఫిష్ మార్కెట్ ప్రారంభం

పులివెందుల టౌన్ : స్థానిక రాఘవేంద్ర హాల్ సమీపంలో పాడా నిధులు రూ.2 కోట్లతో నిర్మించిన మటన్, ఫిష్ మార్కెట్‌ను శుక్రవారం 26వ వార్డు కౌన్సిలర్ లక్ష్మిప్రసన్న ఆధ్వర్యంలో పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మోనోహర్‌రెడ్డిలు ప్రారంభించి మాట్లాడారు. అలాగే ఉలిమెల్ల రోడ్డులోని వెంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో రూ.30 లక్షలతో నిర్మించిన గోశాలను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హఫీజ్, సివిల్‌సప్లై రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డి, కమిషనర్ రమణారెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జిలు కిషోర్, చంద్రమౌళి, కౌన్సిలర్లు కోడి రమణ, రజియా, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు 37వ వార్డులో ప్రచారం

ప్రొద్దుటూరు: స్థానిక 37వ వార్డులో శనివారం ఉదయం 7 గంటలకు ఎన్నికల ప్రచారం ప్రారంభవుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

17న నూర్ బాషా దూదేకుల సంఘం సమావేశం


మాట్లాడుతున్న సంఘం ప్రొద్దుటూరు అధ్యక్షుడు నాగూర్

ప్రొద్దుటూరు: స్థానిక కొర్రపాడు రోడ్డులోని పాలిటెక్నిక్ కళాశాల ఎదురుగా ఉన్న రాచమల్లు వారి మైదానంలో ఈ నెల 17న నూర్ బాషా దూదేకుల సంఘం ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం ప్రొద్దుటూరు అధ్యక్షుడు నాగూర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పగిడాల దస్తగిరి తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ నూర్ బాషా దూదేకుల సమస్యలు, వాటి పరిష్కారం కోసం సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి హాజరవుతారని తెలిపారు. నియోజకవర్గంలోని నూర్ బాషా దూదేకుల కులస్తుందరూ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కోటవీధి రమేష్, కల్లూరు మహ్మద్ రఫీ, జూటూరు దస్తగిరి, గూడూరు కమాల్ బాషా, వాటర్ ప్లాంట్ సుభాన్, చిన్న దస్తగిరి, నడింపల్లె బాషా, పగిడాల కిరణ్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు భూమిపూజ


డ్రైనేజీ పనులకు భూమిపూజ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి

బద్వేలు అర్బన్: మున్సిపాలిటీ పరిధిలోని 13, 14వ వార్డుల పరిధిలో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు శుక్రవారం మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి, జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ మదీన దస్తగిరి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ సుధ ఆధ్వర్యంలో చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే నిధులు కేటాయించడంతో పనులు ప్రారంభించామని తెలిపారు. వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ ఉమర్, వార్డు కౌన్సిలర్ హసాన్, ఆయా వార్డుల ఇన్‌చార్జిలు మౌలాలి, షఫి, ఖాజా, జమాల్‌వలి, షంషీద్, నూరుల్లా పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులకు భూమిపూజ

మున్సిపాలిటీ పరిధిలోని మైదుకూరు రోడ్డులోని వాసవి అపార్ట్‌మెంట్ వద్ద రూ.7 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న డ్రైనేజీ పనులకు శుక్రవారం మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు సుధాకర్‌రెడ్డి భూమిపూజ చేశారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ పదేళ్లుగా వాసవి అపార్ట్‌మెంట్ వద్ద డ్రైనేజీ కాలువ లేక అపార్ట్‌మెంట్ వాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, నేడు పనులు ప్రారంభించడంతో సమస్యకు పరిష్కారం లభించిందన్నారు. మున్సిపాలిటీని అన్నిరకాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, మున్సిపాలిటీ నాయకులు సుబ్బారెడ్డి, శేఖర్‌రెడ్డి, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కె.వి.సుబ్బారావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు సుబ్బారావు, తుమ్మలపెంట సురేష్, నాగేంద్రప్రసాద్, సుధాకర్‌రావు, సత్యనారాయణ, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు చేయడం సంతోషం


బాడీ ఫ్రీజర్‌ను వితరణ చేస్తున్న విద్యుత్ ఉద్యోగులు

కమలాపురం : ఉద్యోగాలు చేసుకుంటూ సేవా సంఘంగా ఏర్పడి సేవా కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందని ఏపీఎస్‌పీడీసీఎస్ ఎస్ఈ రమణ తెలిపారు. శుక్రవారం కడప విద్యుత్ ఉద్యోగుల సామాజిక సేవా సంఘం ఆధ్వర్యంలో వితరణ చేసిన బాడీ ఫ్రీజర్‌ను కమలాపురంకు చెందిన మదర్ థెరిసా సేవా సమితి ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు జూటూరు విజయ్‌కు ఆయన అందజేసి మాట్లాడారు. ఉద్యోగం చేసుకుంటూ తమ ఉద్యోగులు సేవా కార్యక్రమాలు వైపు కూడా దృష్టి సారించడం అందులో తనను భాగస్వామ్యం చేయడం గర్వంగా ఉందన్నారు. అలాగే వేసవి కాలంలో పాదాచారులు ఇబ్బందులు పడకుండా తమ విద్యుత్ ఉద్యోగుల తరపున చలివేంద్రాలు ఏర్పాటు చేసి మజ్జిగ, నిమ్మరసం, పానకం పంపిణీ చేస్తామన్నారు.

ఇంటింటి ప్రచారంలో మున్సిపల్ చైర్మన్

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని బిస్మిల్లాబాద్, వెంకన్నగారిపల్లె గ్రామాలలో మున్సిపల్ చైర్మన్ ఎం హర్షవర్ధన్‌రెడ్డి శుక్రవారం సాయంత్రం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం

ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి


ప్రభుత్వ పథకాల ద్వారా పొందిన లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

దువ్వూరు: ప్రజా సంక్షేమమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని యర్రబల్లె గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్ధిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులం,మతం, పార్టీలు చూడకుండా అర్హులకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. ఈ ఐదేళ్లలో ప్రతి కుటుంబానికి రూ.1.50 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు ప్రభుత్వం నుంచి లబ్ధి చేకూరిందని తెలిపారు. ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇచ్చామని, వాటిని ప్రభుత్వ ఖర్చులతో రిజిస్ట్రేషన్ చేసి అక్కాచెల్లెమ్మలకు పూర్తి హక్కు కల్పించామన్నారు. వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, అమ్మ ఒడి లాంటి పథకాలను సీఎం జగన్ ప్రవేశ పెట్టి మహిళల అభ్యున్నతికి కృషి చేశారని ప్రశంసించారు. రైతులకు రూ.13,500 రైతు భరోసా అందిస్తున్నామన్నారు. రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వమే పంటల బీమా చేయించి, ప్రకృతి వైపరీత్యాల వలన నష్టపోయిన రైతులకు పంట నష్టంతో పాటు ఇన్‌పుట్ సబ్సిడీ అందిస్తున్నామని గుర్తుచేశారు.

చంద్రబాబు హామీలను నమ్మవద్దు

గతంలో టీడీపీ పాలనలో చంద్రబాబు అబద్ధపు హామీలిచ్చి ప్రజలను మోసం చేశారని, మళ్లీ ఇప్పుడు ఆయన అబద్ధపు హామీలిచ్చి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ప్రజలకిచ్చిన ప్రతి హామీని అమలు చేశామని, ప్రజల కోసం అహర్నిశలు కష్టపడే జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాల్లో 5 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.9.20 లక్షల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసహాయ సలహాదారుడు తిరుపాల్‌రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, జిల్లా వ్యయసాయ సలహామండలి చైర్మన్ కానాల ఓబుళరెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ మదీనా దస్తగిరి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జెడ్పీటీసీ మేరువ కృష్ణయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు బూసా నారాయణరెడ్డి, మిద్దె రసూల్ గౌస్, గండ్లూరు ఖాసీం వల్లి, మంగపట్నం నారాయణరెడ్డి, నాగూర్ బాషా, మూలె ఈశ్వర్‌రెడ్డి, యనమల రవీంద్రారెడ్డి, జిల్లా యువజన కార్యదర్శి శివనాగేంద్ర, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బాషా, వెంకటసుబ్బారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, పుత్తా శ్రీనివాసులరెడ్డి, వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

మండలంలోని గుడిపాడు గ్రామంలో రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని శుక్రవారం రఘురామిరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడు తిరుపాల్‌రెడ్డిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సచివాలయం పరిధిలోని ఆర్బీకేలను నిర్మించి రైతులకు నాణ్యమైన సేవలను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. సీఎం జగన్ రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారని చెప్పారు. రైతులు వ్యవసాయ ఉత్పత్తులు అమ్ముకునేందుకు ఎక్కడికి వెళ్లాల్సిన అవసరం లేదని, రైతు భరోసా కేంద్రాల్లోనే ప్రభుత్వం మద్దతు ధరతో వారి ఉత్పత్తిని కొనుగోలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గోపిరెడ్డి బాబు, మండల సచివాలయాల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు గోపిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, గురివిరెడ్డి, తుమ్మల చిన్న, జేష్టాది రవికుమార్, ఇరగంరెడ్డి విజయగోపాల్‌రెడ్డి, మంచాల రాజగోపాల్‌రెడ్డి, గుడిపాడు సర్పంచ్ మహబూబ్ షరీఫ్, మండల వ్యవసాయాధికారి అమరనాథరెడ్డి, ఈఓపీఆర్డీ శివప్రసాద్, చింతకుంట ఎంపీటీసీ ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు దువ్వూరు సచివాలయం ప్రారంభం

దువ్వూరులో నూతనంగా నిర్మించిన సచివాలయం -1, ఆర్‌బీకేలను శనివారం ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి ప్రారంభిస్తారని ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి తెలిపారు. మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

పేదలకు వరం సీఎంఆర్ఎఫ్

మైదుకూరు: సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మైదుకూరుకు చెందిన షేక్ కాటా ఖలీల్‌కు మంజూరైన రూ.34 వేలు చెక్కుతో పాటు నియోజకవర్గంలోని పలువురికి మొత్తం రూ.28.96 లక్షల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడుట్రాక్టర్ గౌస్, ఖలీల్ పాల్గొన్నారు. చాపాడు: ఆపదల్లో ఇబ్బందులు పడిన, నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం అందించే ముఖ్యమంత్రి సహాయనిధిని బాధిత కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి సూచించారు. మైదుకూరు పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని 36 మంది బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.28.96లక్షల చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.